35 ఏండ్లకు పైబడిన స్త్రీపురుషులకు శక్తిచిట్కా

వయోవృద్ధులుగా, అలసటగా నిస్సత్తువగా మరియు నిరుత్సాహముగా వుండి మీ యవ్వనములో వలె శరీర కష్టముతోకూడిన పనులు చేయలేక పోవుచున్నారా? అట్లయిన చో యిప్పుడే, యీ రోజే మీ మందుల పాత పనుల పెట్టె వై-టాబ్స్ (Vi-Tabs)ను అడగండి. ఈ ఆధునిక ఔషధము మీ శరీర అవయవములను త్వరగా బలము గలిగించి, మిమ్ములను యవ్వనములగాను, శక్తివంతులగాను మరియు శరీర కష్టముతోకూడిన పనులన్నియు ఉత్సాహముతో చేయునట్లుగా చేయును. దీనిని వినర్జించి, అకాల వృద్ధాప్యము పొల్పడకండి. యీ రోజే మీ మందుల పాతునుంచి వై-టాబ్స్ (Vi-Tabs) తెచ్చుకొని వేసింపి త్వరగా యౌవ్వనులకండి. సంపూర్ణ తృప్తికి హామీ యిచ్చుచున్నాము.

ఫర్నిచరు సప్లయి

హైస్కూలుకు ఫర్నిచరు, పరికరములు సప్లయి చేయుటకు సీలుచేసిన టెండర్లు 26—3—58 లోగా కోరబడుచున్నవి. వివరములకు హెడ్మాస్టరు, బోర్డు హైస్కూల్లు పామర్రుపాడు (పో) గుంటూరు జిల్లా.

పిడుదల అమ్మకము

ఒక్కొక్క పురుషుల వాచీ 5 సం. గ్యారంటీ.

నం. 55 పైజా 10½	నం. 56 పైజా. 10½
నాన్ వాటర్ ప్రూఫ్	వాటర్ ప్రూఫ్
జాయల్ వాచ్ 20/-	15 జా. 40/-
5 జా. క్రోం 27/-	17 ,, 48/-
15 జా. గోల్డ్ 38/-	21 ,, 52/-
సికెట్ వాచ్ 15/-	క్లాసిమ 18/-
,, సుపీరియర్ 18/-	సుపీరియర్ 22/-
51 కాడల్ వాచ్ '51' పాటర్ కూడిన 7/-	

FREE INDIA WATCH Co.
PO. BAG NO 6724, CALCUTTA 7

శ్రీ దుర్గా జ్యోతిషాలయము

మెయిన్ రోడ్డు, తణుకు

ప్రశ్నలు, జాతక భావములు, వాస్తు గ్రహదోషములకు సమ్మసంప్రదించండి.

ఆంధ్రదేశమంతటా పలువురచే ప్రశంసార్హులు పొందిరి.

పండిత్ శ్రీ సీతారాం నేపాల్ శర్మ.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్ టెండరు

కృష్ణాజిల్లా, విజయవాడలో వ్వల చేతి సర్దిశములకుగాను లూ దిగువ నుదహరించిన సమూనాలు గల భవనములు నిర్మించుటకు సీలు చేసిన టెండర్లు 3—2 కాంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిల్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే విజయవాడలో వారి ఆఫీసువద్ద 16—4—58 తేదీన సా. 4 గంటల వరకు తీసికొనబడును. మిగతా వివరములకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి దరఖాస్తు చేసికొనవలెను. టెండరు షెడ్యూల్సు కొరకు దరఖాస్తులు 10—4—58 లోగా సూపరింటెండింగ్ ఇంజనీరువారికి అందవలెను.

టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 10.20 (పది రూపాయల ఇరువది పయసాలు పైనలు పెట్టు 1 కి) కట్టడము నమూనా

ఏ. నమూనా రెండు యూనిట్లు.

ప్రథమ ధరావతు రు. 3,330/—

బి. నమూనా నాల్గు యూనిట్లు.

ప్రథమ ధరావతు రు. 3,320/—

సి. నమూనా నాల్గు యూనిట్లు.

ప్రథమ ధరావతు రు. 2,360/—

డి. నమూనా ఎనిమిది యూనిట్లు.

ప్రథమ ధరావతు రు. 3,120/—

(సం) సి. కృష్ణారెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, విజయవాడసర్కిల్

బాల్మి మేహమచ్చలు

పగైన పద్మ బ్రాధులకు గ్యారంటీ చికిత్స
వివరములకు కిటుగాను ఓపరము

జయరామ్ & కో (రిజిస్టర్డు) పసలపూడి (తణుకు) రాజమండ్రిపురం మా. గా. జిల్లా.

కావలెను

గుంటూరుజిల్లా ఫిరంగిపురంలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ వార ఎజెంటులను అమ్మడానికి ఒక ఏజెంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు-2.

చిన్నకథ

"ఇల్లు నిలబెట్టుకో ★"

రచన రమణశ్రీ

"ఇల్లు వేలం వేయిస్తారటగా!"

అంది రాధ పసిపాపని పొత్తిళ్ళలో పాదివి కొని పిలిస్తూ.

"ఏం యిల్లు? ఎవ రిల్లూ?" అన్నాడు వెంకయ్య.

"ఏం యిల్లూ ఏవరిల్లూ అంటూ కూర్చోండి! పిరి క్లేమిటి? ఎవరిల్లో వేలం వేసుకొంటే వాడేం? మీ మోవనారు కట్టించి పోయినిల్లు. బాకీ మూలు చేసుకొనే ఆసామీ ఎడి ఏదిలో నిలదీసి, తలదీసి పరువూ మర్యాద బజార్లో అమ్మి పారేస్తాడు. మన కేం పట్టిన ట్యూరుకుంటే అంత పనీ జరిగి తీరుతుంది" అంది రాధ.

వెంకయ్య తుక్కి నులకమంచంమీద తలపట్టు కూర్చున్నాడు.

"మనిల్లే! వేస్తే వెయ్యనియ్! అంతా కర్మను కొని వూరుకోవాల్సిందే!"

వెంకయ్య వూపిరి భారంగా వదిలాడు. వూపిరికి ప్రాణం వచ్చింది. మేఘంలా మారింది. ఎదురుగా నిలబడి వలకరించింది.

వెంకయ్య సిచ్చిగా నవ్వాడు వూపిరి రూపాన్ని చూసి.

"ఏం నవ్వుతున్నావు? నీ గతకాలపు విలాసవినాశ స్వరూపాన్ని ఒక్కసారి వెనక్కు తిరుగు"—వెంచయ్యలో నుడి దిరిగింది చిన్న గాలి దుమారం. ఆ గాలి దుమారంలో ఇల్లు కూలిపోతోంది. తండ్రి స్వయంగా కట్టించుకొన్న యిల్లు. పునాదులో క్రక్కదలి నేల మట్టం అయిపోయింది. ఆ ధూళిలో దుమ్ములో శిథిలాల మధ్య జీవితం వూగుతోంది!

"పేకాట రోజూ ఎందు కాడేవాడివి? పందుగుల్లో పబ్బాల్లో ఇల్లాగా వందలు వందలు తీసుకెళ్ళి గాలిపటాల్లో ఎగరేసి వెలగాట మాడేవే? సొమ్ము దగ్గర లేకపోతే, ప్రాంసరీ నోట్లు రాసి చేసేవే? ఎందు కొచ్చిన పనులు?

వెంచయ్య మూల్గాడు.

"ఇంకేం? అనుభవించు—ఒకసారి ఏం చేశావో జ్ఞాపకం లేదూ? ఆ రోజు సంక్రాంతి. పిఠాపురాలు బ్యాంక్‌లో కట్టమన్న డబ్బు నీ దగ్గరుంది. ఎవరో ఆ ప్రాయుడు వచ్చి పిలుచుకుపోయాడు. ఆటకి. నీ కళ్ళలో మెరుపు కమ్మింది. కిర్రీ నవుల్తూ, ముసి ముసిగా నవ్వుతూ పదిమంది మధ్య మాటిక్యం మెరుస్తూ ఉంటే నీ కళ్ళు జిగే లన్నయ్!.

మాటిక్యం చెయ్యి పట్టుకున్నవుడు సిగ్గేసి, విదలించేశావే? పాపం!

"వెంచు బాబూ! వెంచు బాబూ!" అంటూ నీమీదు దువ్వింది. ఆటలో వరుగురికీ నలపాలు సాగించావు. ఆ నలపాలే నీ ఆటకి ఉత్సాహ రేకెత్తించాయి.

రాధ తలవుపో మాసిపోయింది.

పసిపాప కేరింతలు నీకు వినిపించలేదు.

బ్యాంక్‌లో కట్టమని పెద్దమా రిచ్చిన సొమ్ము నీ చేతిలో గుల గుల లాడింది. అంతా జాద మాడేశావు. అప్పటి నీ ముఖ భేదానికి ఎన్ని పోలికలైనా లేవచ్చు!

పసిపాప ముఖం, ఏడుపు కనిపించాయి. రాధ కంఠస్వరం వినిపించింది. ముహం చూపెట్టలేక ముడుచుకుపోయావు. తర్వాతఅక్కణ్ణుంచి తిన్నగా రైలెక్కి పారిపోయావు—టిక్కెట్టు కూడా లేదు నీ చేతిలో—"

తర్వాత ఏం జరిగింది? అన్నట్టు చూశాడు వూపిరికేసి—రాధ మళ్ళీ గొంతెత్తి అరచింది.

"అబ్బాయికి ఆనారా—నుండు తెప్పించండి! నాకు రెండు రోజుల్నించి వాంతులూ, త్రిప్పుటలూ—ఏమిటో మళ్ళీ! మర్నాపారి పిల్లలకి తీసుకెళ్ళి చూపించండి! పని చేసుకోడాని కొచ్చాడా రోపిక లేదు. తర్వాత విచారించి లాభం లేదు."

రాధ కళ్ళలోకి చూశాడు. నీరసంగా నీడ్డు నీకటి. పెనవేసుకొన్న యీతనామయం మైన సుడుటిమీది రేఖలు. తన పెళ్ళినాడు చూసిన రాదేనా యిది? రాధ ఒకటి, రెండు, మూడయింది. తర్వాత ఏమో?.....రెండు రోజుల్నించి వాంతులు..

వేదాంతం తలలో గిర్రున తిరిగింది. అనుపర్యంగా సాగుతోన్న జీవితం.

షావుకారు బాకీ తీర్చేందుకని అప్పు చేశాడు. అప్పు చేశాడు. ఇల్లు తనఖా పెట్టి సొమ్ము తెచ్చి గట్టెక్కాడు.

"నా పోది విను" అంది మళ్ళీ ప్రాణం నిలిచిన వూపిరి మేఘం—

"మళ్ళీ డబ్బు సంపాదించడానికి పేకాటనే అవలంబించావు. ఒక రూపాయి పేక నీ చేతిలో ఆరువేల రూపాయలాట ఆడింది—

నెమ్మదిగా మాణిక్యంతో స్నేహం చేశావు. ఇంకేం! అగ్నికి వాయువు తోడు. రోజూ రాత్రి ఇంటి గంటదాకా మాణిక్య భవనంలోనే నీ ఆట"

"ఇంక చెప్పాడ్దు! అన్నీ నెమరుకు తెచ్చుకొంటే నేనే నని చెప్తా. చేస్తావూ?" అన్నాడు వెంకటేశ్వర్లు.

వెంచయ్య నెరుపులు జాలి, ఆరాధన కోసం తొగలులాడినై. "నీ వ్యవహారం ప్రతి మించిపోయింది. మీ ఇల్లమ్మేందుకు పెట్టినా కొనేవాడుండడు. పెద్ద పెద్ద లక్షల శంకు కలుగుతుంది కూడా. అయిదుల్ల తుఖాదారులతోనే మాట్లాడుకొని వ్యవహారం ఫయిసలు చేసుకోండం. అతని చేతనే ఏదైనా సాయం చేయించుకోండం"—

అని అనాడు.

వెంచయ్య వేడి వేడి సెగలు కక్కుతోన్న కాఫీ నెరుపులతో చప్పరించాడు.

"మీరుండగా మీ యింటి కెద్దంత ఎత్తో దన్నాళ్ళ?"

"అంతా యోభయి రూపాయిల చిల్లర—"

"ఇంక మిగిలే దేముంది? నీ జీవితం, నెలకూ వచ్చే అద్ది నీ జీవితం ఈఎదానికే సరిపోతుంది. నువ్వెన్నాళ్ళికి బాకీ తీరుస్తావు? అది నీవల్ల యయ్యేది కాదు. ఇల్లు అమ్మి పారెయ్యాల్సిందే!"

వెంచయ్య అంటుకొని "రాధ ఒప్పుకొంటే రెండో కంటివాడికి తెలీకుండా ఏనాటికో పూర్తి చేసి, ఏ గుడిసెలోనో నడిపుదుమను."

"ఐతే రాధ అంత అజ్ఞానంగా ప్రవరిస్తోందన్నమాట" బిల్లు చెల్లించి బయటికి కొచ్చారు.

"ఇంటికి నడు"—అన్నాడు వెంకటేశ్వర్లు.

"ఏడుపొస్తోంది. దూరం పో! నా కర్మకు నువ్వెందుకు?"

వెంచయ్య గొంతు మోగింది. ప్రాణం పోసుకొన్న వూపిరి నవ్వుకొంటూ సాగిపోయింది. రాధ రైమని అందుకొంది.

"మీ కేమన్నా పిచ్చెక్కిందా ఏమిటి? నన్ను పొమ్మంటా రేమిటి? ఐస ఆస్తంతా నాశంచేసి, అప్పులు చేసి, దాచిపెట్టి ఇవాల్టికిలా బయట పడ్డారు. ఆ యిల్లు కాస్తా ఎగరేసుకుపోతారు. మీ కేం వీమకుట్టినట్టు లేదు. కుండా ముండతో ఏ చెట్టుకిందో కాపురంచేసే రోజు ముందుంది. అంతకంటె మీరు చేసే ఉద్ధారక మేమిటి?"

మళ్ళీ ఈ పోదంతా రోజూ తప్పతూవుంటేనే గాని ఉండలేదా ఏమిటి?" అన్నాడు వెంచయ్య విసుగ్గా.

"మీకేమైనా పిగ్గుంటేగా?" అని నిక్కి దీసి, "అసలు మీ మగాళ్ళు చేతగాకపోతే వాళ్ళమ్మల్ల పెళ్ళాడ్డాని కెందుకు సిద్ధమౌతారు? పెళ్ళయాక పెడ్డలు సంపాదించి ఇచ్చిన ఆస్తంతా నానా తిరుగుళ్ళూ తిరిగి ధ్వంసంచేసి, చిప్ప చేతికి పుచ్చుకొని, మమ్మల్ని కిమ్మంటే మాకేం కర్మం? మీరు కన్న పిల్లల్ని మీరు తీసుకొని, మమ్మల్ని వారితో పోనివ్వండి! మా బతుకు మేంబతుకుతాం" మగ జీవులందరి మీదా పెద్ద అభాండం పారేసి, వెంచయ్యని నిప్పుల్లో ఉరికించి, వూరుకొంది.

ఒక్క క్షణం ఆ జీవు డింట్లో ఉండలేక పొయ్యాడు. ఒక తప్పుకు ఇన్నిశిక్షలా? ఏదిలో పడ్డాడు. రాధ నిరపరాధ. అంతే? తప్పంతా తనదే!

ప్రతీ యింటి వేపు దిద్దుక్షగా చూశాడు. ఈ ఇళ్ళన్నీ ఈ మధ్య కట్టినవే! అన్నీ రేడియో పేషన్లు—ఎంత లేదన్నా ఒక్కొక్కటి పాతిక ముప్పయి వేలు చేస్తుంది—తన యిల్లో? వర్షాకాలంలో చూడాలి! దాని నై భోగం! నన్నగా ధారల రూపంలో మొదలుపెట్టి తర్వాత వీనుగు తొండాలే!

ఈ రేడియో పేషన్ యిళ్ళన్నీ వల్ల బజారులో అధిక లాభాలో, బ్రాకెట్టు డబ్బులో ఐశ్వర్యవులకితమైన సౌధాగ్రాలే! ఈ సౌధాగ్రాలమీద నివసించే అదృష్టం తనలాంటి అమాయికుల్నించి ప్రత్యక్షంగా దొంగిలించిందే!

బజార్లో కొచ్చి పడ్డాడు. ఎన్నో రకాల సుఖదుఃఖ భూయిష్టమైన దృశ్యాలు ఆనాడు బుద్ధుడూ చూశాడు. ఈనాడు తనూ చూస్తున్నాడు. ఆ దృష్టిలో బుద్ధుని కైవది లోక రక్షదక్షమైన జ్ఞానోదయం—వెంచయ్య యోచనలో మాత్రం బోర విరుచుకుని, పది పది హేను రకాల పోజుల్లో ఫొటోలు తీయించుకొని గదిలో వ్రేలాడించేడు.

ఎవరికో శవం—ఎదురుగా ఎస్తోంది. పక్కన నిలబడి చూశాడు. ఆశ్చర్యం! నిన్నటివరకూ నీ కోసం తన చుట్టూ తిరిగిన గోపయ్య శవం! క్షణంలో మరణం—రాత్రిభోజనంచేసి పడుకొన్నాట్ట! కడుపు నొప్పిసోడా కావాలన్నాట్ట. సోడా తెచ్చేలోపుగానే ప్రాణ పక్షి ఎగిరిపోయింది. అంతే!

అందరూ "అదృష్టమైన చావు ఏ బాధాలేని ప్రాణం పోకడ" అంటుంటే, పిచ్చిగా తన పెద వులమీద నవ్వు పూచింది—

మరికొంత దూరం నడిచాడు.

భూత భవిష్య ద్వర్తమానాల్ని విభజించి, చెవుతోన్న సాదువు! వెంచయ్య చెయ్యి చూచాడు. సాధువు చెవుతోన్నది చెవుల కెక్కలేదు. కళ్ళు కమండలువూ, కృష్ణాజినాల నైపు ముడిందుకుపోయాయి. రుద్రాక్ష మాల హితోపదేశం చేస్తోంది.

"నవగ్రహ శాంతి చేయుంచు. నీ చేతిలో బంగారం పడినా ధూళి కింద రేగిపోతుంది. చాలా కష్టంలో వున్నావు నాయనా!" శిలీముఖంలా చెవుల్లో దూసుకుపోతున్నాయి. వెంచయ్య పేవు మెంటుమీద నడక సాగించాడు.

"ఇలా రావోయ్! వెంచయ్యా!"

లాలనగా వినిపించింది గొంతు. వెనక్కి తిరిగి చూశాడు.

"మావయ్యా! ఎప్పు డొచ్చావూ?" వెంకటేశ్వర్లు మావయ్య కిళ్ళికొట్టు దగ్గర నుంచుని ఉన్నాడు. వెంచయ్య కంఠస్వరం గద్గదికంగా మారింది.

వెంకటేశ్వర్లు పిచ్చా పాట మాట్లాడుతూ, "మా అమ్మాయి బావుందా?" నీ పిలా తరూ రయ్యావే? ఈ మధ్య మగసిల్లవాటట కాదూ?"

వెంచయ్య ముఖవర్ణం సమాధానం చెప్పాడు. వెంకటేశ్వర్లు వాపీ పోవాటల్లోకి దారి తీశాడు.

"సరేగాని....ఇంటి విషయం ఏం తేల్చావు? అమ్మకానికి పెడతావా? లేకపోతే...."

సమాధానం కోసం వెంచయ్య ముఖంలోకి చూశాడు. "పిల్లల విషయమై నాకు బెంగగా వుంది. ఏం దిక్కు తోపడం లేదు. ఇల్లమ్మేస్తే బాటీ పోగా మిగిలేది ఏ పదిహేను వందలో—ఆ డబ్బుతో ఎన్నాళ్ళు?...రాధ చూస్తే ఇల్లమ్మదానికి పల్లవాడంటుంది. ఎక్కడైనా అప్పు తెచ్చి తిర్చమంటుంది."

"నవగ్రహ శాంతి చేయుంచు. నీ చేతిలో బంగారం పడినా ధూళి కింద రేగిపోతుంది. చాలా కష్టంలో వున్నావు నాయనా!" శిలీముఖంలా చెవుల్లో దూసుకుపోతున్నాయి. వెంచయ్య పేవు మెంటుమీద నడక సాగించాడు.

"ఇలా రావోయ్! వెంచయ్యా!"

లాలనగా వినిపించింది గొంతు. వెనక్కి తిరిగి చూశాడు.

"మావయ్యా! ఎప్పు డొచ్చావూ?" వెంకటేశ్వర్లు మావయ్య కిళ్ళికొట్టు దగ్గర నుంచుని ఉన్నాడు. వెంచయ్య కంఠస్వరం గద్గదికంగా మారింది.

వెంకటేశ్వర్లు పిచ్చా పాట మాట్లాడుతూ, "మా అమ్మాయి బావుందా?" నీ పిలా తరూ రయ్యావే? ఈ మధ్య మగసిల్లవాటట కాదూ?"

వెంచయ్య ముఖవర్ణం సమాధానం చెప్పాడు. వెంకటేశ్వర్లు వాపీ పోవాటల్లోకి దారి తీశాడు.

"సరేగాని....ఇంటి విషయం ఏం తేల్చావు? అమ్మకానికి పెడతావా? లేకపోతే...."

సమాధానం కోసం వెంచయ్య ముఖంలోకి చూశాడు. "పిల్లల విషయమై నాకు బెంగగా వుంది. ఏం దిక్కు తోపడం లేదు. ఇల్లమ్మేస్తే బాటీ పోగా మిగిలేది ఏ పదిహేను వందలో—ఆ డబ్బుతో ఎన్నాళ్ళు?...రాధ చూస్తే ఇల్లమ్మదానికి పల్లవాడంటుంది. ఎక్కడైనా అప్పు తెచ్చి తిర్చమంటుంది."

"ఇలాం టప్పు డప్పిచ్చేవా డెవరు? నీకు! లతో లోజులు గడుస్తున్నయ్! వెంచయ్యకు మనశ్శాంతి లేదు. ఎవరితోనో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించాడు కొన్నాళ్ళు. ఎవరితోనైంది రాధకు చెప్పలేదు! నీ ముఖంలో ఏనాటికైనా ఆ రేఖ ఉదయించుతుంది అని ధైర్యం అలా కూరుట కలిగిస్తోంది.

ఎన్ని సమ్మెల్చిచ్చినా, ఏం వచ్చినా ఒక్కసారి బాడా వెంచయ్య కోర్టుకు హాజరు కాలేదు. అసలూ నోటీ దాలా ఖర్చులూ డిక్రీ ఖర్చులూ బేటాలూ అన్నీ కలిపి ఎనిమిది వేల పై చిల్లరకు తేల్చి, అవతలవారు డిక్రీ పొందాడు.

వేలం నోటీసు కూడా జారీ అయింది.

ఇదా వెంచయ్య ఎవరికోసమో ఎదురు చూస్తున్నాడు. దేనికోసమో, కళ్ళు కాయలు కాసు స్నయ్!

"కాం పండి, రాత్రి కడుపు నిండి శిశూదయ వయ్యే సమయం దగ్గర పడింది. పక్కా వాటాళ్ళు, ఇరుగు పొరుగు వాళ్ళు సాయం చేయడానికొచ్చారు!

"మంత్రసానిని పిలుచుకురా! వెళ్ళచయ్యా!" అన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేదు! ఆర్ధ రాత్రయినా మంత్రసానికోసం పరుగెత్తాడు! —

లోపల రాధ కష్టపడుతోంది.

మంత్రసాని వచ్చి చూచి, "పురుడు సానా పట్టం నాగుంది బాబూ! డాక్టరుని తీసుకురావలి...." అని అనిగేసింది.

"ఎరకమ్మా! నీవల్లవదా? ఇదివర కెంత మందికి పురుళ్ళు పోశావు! ఈ మాత్రం దానికి డాక్టరెందుకు?"

వెంచయ్య దిగాలు పడి అన్నాడు.

"నావల్ల నైతే, సెయ్యనేటి బాబూ! ఇదొర కెన్ని పురుళ్ళొయ్యనేదు? సరిగ్గా తిండి తిప్పుల్లేక, నీరసం పడిపోనాది బాబూ! యీయమ్మ!"

ఔను! రాధకు దిగులే! దిగులేన్ని రోజేం పుందని!? డాక్టరు కావాలంటే సొమ్ము కావాలి! ఎక్కడికి పరుగెత్తడం?

తెల్లవారిందో లేదో వారంటులో సిద్ధమయ్యాడు తనఖాదారు. చళాస్త్రికీ స్థిరాస్తి జప్తు!

వెంచయ్య గుండె పేలిపోయింది!

"కాస్త దయదలచమని కాళ్లా వేళ్ళా పడ్డాడు. ఆడ కూతురి ప్రసవావస్థలైనా చూసి, కనికరించమన్నాడు."

"ఇది కోర్టయ్యా! కోర్టు! ఒక్క క్షణం ఆగడానికి వీల్లేదు. ఇంట్లో ఉండే కుందా మందా, నుంచం కుంచం అన్నీ జప్తు కావలసిందే" అన్నాడు అమీనా!

రాధ లోపల స్మృతిలో లేదు!

లేడీ డాక్టరుకు ఆళ చూపించి తీసుకొచ్చాడు.

"ఇదుగో ఇప్పుడే వస్తా" అంటూ వెంచయ్య బయటికి వెళ్ళాడు. డాక్టరింజెక్ష నిచ్చింది. అమీనా జప్తు చేయిస్తున్నాడు.

రాధకి కొంతసేపటికి తెలివొచ్చింది. తన చుట్టూ పిల్లలు తల్లడిల్లి పోతున్నారు!

లేడీ డాక్టరు హాస్పిటల్‌లో జాయిన్ అవమంది!

"ఏవి టవతల గడబిడ" అంటూ మూల్గింది రాదకళ్ళువిప్పి, వెంచయ్యకోసం కలయచూసింది. 'ఆయనేరీ?' అని బాలిగా మూల్గింది.

లేడీ డాక్టర్ హాస్పిటల్‌కు తీసుకురమ్మని వెళ్లిపోయింది. తనఖాదారు జప్తు సందడిలో కొట్టుకొంటున్నాడు! వాటాళ్లో అద్దెకున్నవాళ్ళు "మా సామాన్లమీద కెగబడతారేం?" అని ఎదిరిస్తున్నారు!

బయటి కెళ్ళిన వెంచయ్య తిరిగి రాలేదు! ఆతని కళ్ళలో రుద్రాక్షమాల హితోపదేశం వినిపించి వుంటుంది!

"ఆయ నేరీ?" అంది రాధ మళ్ళీ!

"ఎవరూ సమాధానం చెప్పలేదు! రైలుకూత చెవుల్ని కోత కోస్తూ వినిపించింది!

అద్దె కున్నవాళ్ళే తంటాలు పడి, హాస్పిటల్లో చేర్చారు.

"ఆయనింకా రాలేదా!" అని ప్రశ్నించింది కనిపించిన ప్రతి ముఖాన్ని.

"లేదు! లేదు!" అదే సమాధానం.

రాధ గుండెల్లో భయం పిశాచంలా ఆవేశించింది! ఇంకేముంది. సొట్టలు పడిన తన మంగళ సూత్రం గుటకలు మింగుతూ గుండెలమీద సొలిపోయింది!

ఇందాక నిన్న రైలు కూత!

తలుచుకొనేవారికి, "ఆయన ఆకారం అలా మారిపోయిం దేం? జీవన సమరంనించి, పలాయనం చిత్తగించే ఆయన దున్నులు.."

కెవ్వున కేక వేసింది రాధ! ఆయన విగ్రహాన్ని వూహించుకొని!

నర్సువచ్చి "పోస్టుమేన్ మీకోసం వచ్చాడమ్మా ఏదో ఇన్‌స్యూరు కవరట!

రాధకు స్మృతి కలిగింది!

తమకు డబ్బు పంపించే దాత కెవరూ?

ఇన్‌స్యూరు కవరుతోపాటు ఒక ఉత్తరం! ఉత్తరం నర్సు చదివి వినిపించింది.

"వెంచయ్యా! మన మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలకి స్వాత్యాన్నాయంగా ఈ కవరు పంపాను. వెయ్యి రూపాయలు! ఇది నీ అవసరానికి ఆదుకొంటుంది. మీ నాన్నకూ, నాకూ ఉండే స్నేహం పురస్కరించుకొని ఆనాడు నీ నాయన ఇల్లు కట్టుకు నిలబడడానికి చేసిన ప్రయత్నాలన్నీ నా హృదయంలో మెదుల్తూ ఉండడంచేత నే నీ సహాయానికి పూనుకొన్నాను! నీకు వ్రాసినట్టు నే నిప్పుడు కాశీలో వున్నాను"

అని, "రంగస్వామి" అని సంతకం చేసివుంది.

"రంగస్వామిగారా? " అని రాధ కళ్ళ వెంట కన్నీళ్ళు జలజల రాలాయి. ఇన్‌స్యూరు వెంచయ్య పేర వుంది! అది కూడా తనకి ప్రాప్తం లేదు రాబోలు! పోస్టుమేన్ వెళ్ళిపోయాడు. మళ్ళీ రైలు కూత చెవుల్ని చిల్లులు పొడిచింది!

విచారణలోవున్న ఖైదీ పరారీ

అనంతపురం, మార్చి 20— విచారణలో వున్న ఒక ఖైదీ మాదిగ పెద్దన్న నిన్న పురియం యిక్కడి సబ్ జైలు నుంచి పారిపోయినాడు.

ఇతడు తుమ్మల గ్రామస్తుడు. ఇంటి తలుపులు బద్దలు కొట్టి దొంగతనం చేసినట్లు యితనిపై నేర మారోపింప బడింది. ఇతడు ఏవి ఓలల ప్రతిం అతన్ను చేసి స్థానిక సబ్ జైలులో నిర్బంధించి వుంచారు. నిన్న ఉదయం యితనిని గురుశంపకు ఎదిలగా పారిపోయాడు. ఇతని కోసం పోలీసువారు పట్టణ మంతా గాలించారు. కాని, ఇతడు దొరకలేదు.

అరబ్ రాజ్యాల రాజకీయ చైతన్యం

—బాగ్దాద్ రక్షణ వ్యవస్థ విచ్ఛిత్తికి దారితీయదా

ఇరవై రెండు బాగ్దాదు ఒడంబడిక రాజ్యాల సమావేశం జరిగింది; అంతకు పూర్వం ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సమావేశం జరిగింది. ఈ రెండూ కూడా పశ్చిమ యూరపు, మధ్యప్రాచ్యం రాజకీయ వాతావరణానికి సంబంధించినట్టివి.

ఈబాగ్దాదు సమావేశం జరిగిన రెండవనే ఎంతో ప్రధానమైన పరిణామాలు జరిగినవి. వీటి విషయం గురించి తెలిసికోవటానికి ముందు, అసలు బాగ్దాదు ఒడంబడిక ఆనాడు ఏ యే పరిస్థితులలో ఏర్పడింది ప్రశ్నపంలో అనుగతం చేసికోవాలి.

గత చరిత్ర

రెండవ ప్రపంచయుద్ధానంతరం పశ్చిమలిసియాలోని అరబ్ రాజ్యాలలో పాశ్చాత్య రాజ్యాలపట్ల విద్వేషం, క్రోధం ప్రబలినవి. అలా ప్రబలటానికి ఎన్నో కారణాలు ఉన్నవి.

ఆ విద్వేషం, ఆ క్రోధం ఫలితంగానే ఆయా రాజ్యాలలో రాజకీయ పరిస్థితులు మారినవి. రాజకీయ చైతన్యం వాటిలో హెచ్చయినది. అన్నీ ఏకంగావాలన్న దృఢమైన కాంక్ష గట్టిగా వాటిలో ఏర్పడిన కారణంగా అంతకు ముందే ఏర్పరచుకొన్న అరెబ్ లీగ్‌ను సుస్థిరం చేసికోగల్గినది. మతం, భాష, సంస్కృతి—ఈ మూడు అరబ్ రాజ్యా లన్నింటికి ఒకటే గనుక, అవి అన్నీ

కేవ ఎత్రాటిమీద నడవాలనే సంకల్పంతో 1944 లోనే అరబ్ లీగ్‌ను ఏర్పరచుకొన్నది. అందులో ఈజిప్టు, ఇరాక్, సిరియా, లెబనాన్, జోర్డాన్, అరేబియా, ఎమెనులు సభ్యత్వ రాజ్యాలు. అవి జేరిన కొంతకాలానికి సూడాన్, లిబియాలు గూడా జేరినవి.

కాని ఈ లీగ్ అనుకొన్న ఫలితాలను సాధించ లేకపోయింది. దానికి కారణం అంతరంగికంగా వారిలో వారికి రాజకీయంగా అభిప్రాయ భేదాలు, మనస్పర్థలూను.

వాటిని అనాడు నాలుగు రకాలుగా విభజించవచ్చు:

1. ఇరాక్, జోర్డాన్‌లు ఏలే హషమైట్ రాజకుటుంబాలకు అరేబియాకు, స్పర్థలు వున్నవి. సిరియా, ఈజిప్టులు అరేబియా వైపు మొగ్గినా అరేబియా రాజుకు యదార్థమైన అధికారం ఇవ్వటానికి మాత్రం అవి అంగీకరించలేదు.

2. అరబ్ రాజ్యాలన్నీ ఇటీవలగానే స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న కారణంవలన వాటి ఆన్నింటి దృష్టి గూడా, ఐకమత్యంగా నలుగురూ వుండామనే విషయంమీద కన్నా ఎవరికి వారు తమ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలి అనే విషయం మీదనే ప్రవరించినది.

3. ఈ రెబ్ రాజ్యాలకు వాటిలో వాటికి మనస్పర్థలు వున్నవి. ఎవరికి వారు నాయకులమని అనుకొన్నారు.

4. ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అందరు అనుకొన్నారు. కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి ఎవరికి వారు వేరై పోయారు. నేటికి ఇదే పరిస్థితి.

కనుక ఈ అన్ని కారణాలవలన నాజరు నాయకత్వాన ఏర్పాటయిన అరబ్ లీగ్ 1955 నాటికి వుండి గూడా వుండనట్లే అయింది. ఇక దాని ఫలితం ఏమిటీ అంటే బాగ్దాద్ ఒడంబడిక, డమస్కస్ ఒడంబడికలు ఏర్పడటమే.

డమస్కస్ ఒడంబడిక 1955 అక్టోబరు 21 న జరిగింది. మొదట్లో ఈజిప్టు, సిరియాలు మాత్రమే ఇందులో జేరినవి. అనంతరం అరేబియా గూడా చేరినది.

బాగ్దాద్ ఒడంబడికకు నాందీవచనం అమెరికా బ్రిటనులు పలికినే, డమస్కస్ ఒడంబడికకు ఈజిప్టు నాందీవచనం పలికింది. బాగ్దాద్ ఒడంబడికకు ప్రతీకారంగా ఏర్పడినదే ఈ డమస్కస్ ఒడంబడిక. ఈ విషయం మాత్రం విస్మరించరాదు.

ఇజ్రాయిల్‌ను ఎదుర్కొనటానికిగాను తగినంత బలాన్ని సమకూర్చుకొనటానికి, పాశ్చాత్య రాజ్యాలవారిని అవసరం వచ్చినపుడు సమష్టిగా ఎదుర్కొనటానికి ఈ డమస్కస్ ఒడంబడిక ఏర్పడినది.

దీని ప్రధాన ఆశయం విషయం అలా వుండగా, మిలిటరీ స్ట్రాటెజీ, తత్సంబంధమైన కార్యకలాపాలను, కొనసాగించటానికిగాను అవసరమైన ధనాన్ని ఒడంబడికలోని సభ్య రాజ్యాలన్నీ పూర్తిగా భరించాలని గూడా వున్నది. మొత్తం మీద ఈ ఒడంబడిక బాగ్దాద్ ఒడంబడికను దెబ్బ గొట్టడానికే ఏర్పడినది.

బగ్దాద్ ఒడంబడిక

ఇక బాగ్దాద్ ఒడంబడిక ఏ పరిస్థితులలో ఏర్పడ్డదీ తెలుసుకొందాము.

అసలు ఈ ఒడంబడికకు మూలం ఇరాక్. ఇరాక్ 1932 నుంచి స్వతంత్రంగా వుంటూ వచ్చింది. 1936—1944 మధ్య ప్రభుత్వం ఎన్నో అవాంతరాలకు, ఒడుదుడుకులకు గురి అయింది. ఈజిప్టులో మాదిరిగా ఇక్కడ గూడా బ్రిటనుతో 1930 లో చేసికొన్న ఒడంబడిక ప్రజల విమర్శలకు గురిఅయింది. బ్రిటనుకు ఈ ఒడంబడికవలన ఇరాక్‌లో పలుకుబడి ఎక్కువయింది. ఆర్థిక, మిలిటరీ రీతుల బ్రిటను సంపాదించుకొన్న పలుకుబడిని ఇరాక్‌లో ప్రజల